
మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్



ఝరాసంగంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ మాధురి

**ఝరాసంగం, మే 27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో నిర్వహిస్తున్న జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం అదనపు కలెక్టర్ మాధురి పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు కల్గకుండా జొన్నలను కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ ఎస్ రాజు, తహసీల్దార్ సంజీవరావు, ఏఈఓ వెంకటేశం, ఆరే రామారావు, సొసైటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కిరాణా దుకాణంలో నిషేదిత గుట్కా స్వాధీనం

**రామచంద్రాపురం, మే 27, ప్రభాతవార్త:** రామచంద్రాపురం పోలీసు ఠాణా పరిధిలోని కనుకుట ఏరియాలో ప్రభుత్వం నిషేధించిన గుట్కాను బాలాజీ కిరాణా దుకాణంలో అమ్ముతుండగా సోమవారం పోలీసులు దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. దుకాణంలో అమ్మకానికి సిద్దంగా ఉంచిన తంబాకు 2 బస్తాలు (60 ప్యాకెట్లు), చౌనీ ఫిటెల్ తంబాకు 13 ప్యాకెట్లు, ఎస్ఎస్ వన్ తంబాకు 30 ప్యాకెట్లు, మేరాజ్ తంబాకు 4 ప్యాకెట్లు, గోకుల్ డిలక్స్ మిక్స్ 20 ప్యాకెట్లు, ఆర్‌ఆర్ 40 ప్యాకెట్లు, స్వాగత్ గోల్డ్ 70 ప్యాకెట్లు, ఎం–1 60 ప్యాకెట్లు, డబుల్ బ్లాక్ 60 ప్యాకెట్లు, బాహుబలి 6 ప్యాకెట్లు, 24 క్యారెట్ పాన్ మసాలా 10 ప్యాకెట్లు, పాన్ బహర్ పాన్ మసాల 5ప్యాకెట్లు, వి–1 30 ప్యాకెట్లు, బ్లాక్ లేబుల్ తంబాకు 30 ప్యాకెట్లులను స్వాధీనం చేసుకున్నామన్నారు.

# లింగా నిర్ధారణ చేపడితే కఠిన చర్యలు

**-స్త్రీ, పురుషుల నిష్పత్తిని సమానంగా ఉండేలా చూడాలి**

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్**



జిల్లా సలహా కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా॥ శ్రీనివాస్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ(లింగ ఎంపిక నిషేధ) చట్టం 1994 రూల్స్ 1996 ఉల్లంఘించిన సెంటర్ల, యాజమాన్యాలు, లింగ నిర్ధారణ చేపడితే వారిపై పిసిపిఎన్‌డిటి యాక్ట్ ప్రకారం చట్ట రీత్యా చర్యలు చేపడతామని జిల్లా వైద్య అరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్‌లోని జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిసిఅండ్‌పిఎన్ డిటి జిల్లా సలహా కమిటీ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. గర్భంలో బిడ్డ అరోగ్యంగా ఉన్నాడా లేదా ఏవైనా అంగవైకల్యంతో ఉన్నాడా లింగ సంబంధిత వ్యాధుల గుర్తింపు, చికిత్స జన్యు జనితమైన జీవకణాలలో కలిగే అసాధరణ మార్పు గుర్తింపు చికిత్సకై మాత్రమే స్కానింగ్ మిషన్ వినియోగించాలన్నారు. పిసిఅండ్‌పిఎన్‌డిటి యాక్టు అనుసరించి కొత్తగా రిజిస్ట్రేషన్, రెన్యువల్స్ చేసుకోనే వారు జిల్లా కార్యాలయంలో సంప్రదించాలన్నారు. అల్ట్రాసౌండ్ స్కానింగ్, మెషిన్ల రిజిస్ట్రేషన్ గడువు తేదీకి ఒక నెల ముందే పీసీ అండ్ పిఎన్ డిటి పోర్టల్‌లో అన్‌లైన్ దరఖాస్తు చేసుకొని జిల్లా కార్యాలయంలో అందజేయాలన్నారు. రిజిస్ట్రేషన్ గడువు ముగిసిన తర్వాత నడిపిస్తున్న యజమాన్యాలపైన కఠిన చర్యలు తప్పవన్నారు. స్కానింగ్ మెషిన్‌ని ప్రత్యేక నిపుణులైన వైద్యులు, రేడియాలజిస్ట్, గైనకాలజిస్ట్ ద్వారా మాత్రమే నిర్వహించాలని అదేశించారు. సలహా కమిటీ సభ్యులు జిల్లా ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటలింగం తదితరులు మాట్లాడారు. సమావేశంలో సలహా కమిటి సభ్యులు డాక్టర్ సుజాతలక్ష్మీ, డాక్టర్ వేణు, డిపిఆర్ఓ రవికుమార్, స్వార్డ్ఎన్జీవో సభ్యులు వసంత, రాజలింగం, మెంబర్ కన్వీనర్ డాక్టర్ రజిని, డాక్టర్ శ్రీనివాస్, డిప్యూటి డ ెమో నవీన్‌రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నెలాఖరు కల్లా ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తాం

**-జిల్లా అదనపు కలెక్టర్ వెంటేశ్వర్లు**



కూకుట్లపల్లి గ్రామంలో వరి ధాన్యంపు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, రైతులతో మాట్లాడిన జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**కొడిపల్లి, మే 27, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ అదీనంలో నడుస్తున్న కొనుగోలు కేంద్రాల ద్వారా ఈ నెలాఖరి కల్ల ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తామని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమ వారం నాడు మండల పరిధిలోని కూకుట్లపల్లి గ్రామంలోగల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, వరి ధాన్యంను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతు ధాన్యం కొనుగోలులో రైతులు ఏమాత్రం ఆధైర్యపడవద్దని రైతులకు అండగా ఉండి, చివరి గింజ వరకు కొంటామని ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు లో సరైన తేమ శాతం నమోదు చేయాలని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలులో రవాణా కొసం ఇతర జిల్లాల నుంచి అదనపు వాహనాలు తెప్పించి, అదనపు వాహనాల లో ధాన్యం లోడింగ చేయిస్తామని ఆయన తెలిపారు. ముఖ్యంగా వరి కొనుగోలు కేంద్రాలు నత్తనడకన సాగుతున్నట్లు భావించి రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ఆయన హితవు పల్కినారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలను కల్పించి, రైతులకు ఏలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఈయన తోపాటు కొనుగోలు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



చేర్యాల పెద్దమ్మగడ్డ పాఠశాలలో పోలింగ్ సిబ్బందికి సూచనలిస్తున్న జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**చేర్యాల,మే27,ప్రభాతవార్త**

నల్గొండ,ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా కొమురవెల్లి,చేర్యాల,మద్దూరు,దూల్మిట్ట మండలాలలోని పోలింగ్ కేంద్రాలను సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందికి తగు సూచనలిచ్చారు.52మంది అభ్యర్థులు ఈ ఎన్నికల పోటిలో ఉన్నందున బ్యాలేట్ పేపర్‌ను పూర్తిగా చూసి ఓటేసేందుకు ఓటర్లకు తగిన సమయాన్ని కేటాయించినట్లు వారు తెలిపారు.ఓటు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమీషన్

చేర్యాల,కొమురవెళ్ళి,మద్దూరు,దూల్మిట్ట మండలాల్లో నల్గొండ,ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నిక జరుగుతున్న సందర్భంగా సోమవారం సిద్దిపేట జిల్లా పోలీస్ కమీషనర్ డాక్టర్.బి.అనురాధ చేర్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రాలను,దూల్మిట్ట మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.ఈ సందర్భంగా పటిష్టమైన బందోబస్తు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి దిశా,నిర్ధేశం చేశారు.కమీషనర్ వెంట హుస్నాబాద్ ఏసిపి సతీష్,చేర్యాల సిఐ శ్రీను,ఎస్బి ఇన్స్‌పెక్టర్ కిరణ్,ఎలక్షన్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్ గౌడ్, చేర్యాల ఎస్సై దామోదర్,మద్దూరు ఎస్సై యూనస్ అహ్మద్ అలీ,సిబ్బంది పాల్గొన్నారు.

## మంజీర పైప్‌లైన్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్

**తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నాం : అదనపు కలెక్టర్ చంద్రశేఖర్**



అంగడిపేట మంజీరా పైప్‌లైన్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**సంగారెడ్డి టౌన్, మే 27, ప్రభాతవార్త:** సంగారెడ్డి పట్టణంలో గత మూడు రోజులుగా తాగునీటి సరఫరా నిలిపోయిందనడం సరికదాని, సమస్య వచ్చిన వెంటనే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమస్యలను పరిష్కరించి నీటి సరఫరా అయ్యేలా చర్యలు తీసుకున్నామని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. అంగడిపేటలోని పైప్‌లైన్‌ను సోమవారం అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్‌న మాట్లాడుతూ పట్టణానికి అంగడిపేట నుంచి మంజీరా ఇంటెక్ 600 మీటర్ల వ్యాసంగం గల పైప్ లైన్ ద్వార నిరంతరం నీరు సరఫరా అవుతోంద్నారు. శనివారం రాత్రికి పైప్‌లైన్ పగిలిపోందని తెలుసుకుని వెంటనే ఆదివారం మరమ్మత్తు పనులు చేయించామన్నారు. పట్టణంలోని 1,2,3,5,18,22 వార్డులల ఆదివారంం ఉదయం మాత్రమే నీటి సరఫరా కాలేదని, ఆయా కాలనీల్లో ట్రాక్టర్‌ల ద్వార నీటిని సరఫరా చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సిబ్బంది, కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి

**-రాయిలాపూర్ కొనుగోలు కేంద్రం ఆకస్మిక తనిఖీలో**

**జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**



రాయిలాపూర్‌లోని వరిధాన్యం కోనుగోలు సెంటర్లో రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

**రామాయంపేట మున్సిపాలిటీ, మే 27, ప్రభాతవార్త ః** రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు పూర్తిచేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు రామాయంపేట మండలం రాయిలాపూర్ గ్రామంలోని వరిధాన్యం కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి రికార్డులను, క్వాలిటీని పరిశీలించి వరి ధాన్యం సేకరణపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఖరీఫ్ సీజన్ కన్నా ఈ రబీలో ఎక్కువ ధాన్యం కొనుగోలు చేశామన్నారు. నిన్నటి వరకు జిల్లా వ్యాప్తంగా 2 లక్షల 40వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆయన వివరించారు. ఇక్కడ సేకరించిన ధాన్యాన్ని సిద్దిపేట, గద్వాల, మహబూబ్‌నగర్ జిల్లాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు సెంటర్లలో అధికారులు వర్షాలు ఎక్కువకాక ముందే కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట తహశీల్దార్ రజిని, వ్యవసాయ శాఖ అధికారి రాజ్‌నారాయణ, రామాయంపేట పిఎసిఎస్ సీఈవో పుట్టి నర్సింలుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ వైర్లకు అడ్డు తగులుతున్న చెట్లను వెంటనే తొలగించాలి

**-లేని యెడల మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపడుతాం**



మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి అందోళన చేస్తున్న కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు

**సిద్దిపేట రూరల్, మే 27, ప్రభాతవార్త :** విద్యుత్ వైర్లకు అడ్డు తగులుతున్న కొనాకార్పస్ చెట్లను వెంటనే తొలిగించాలని లేని యెడల మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపడుతామని కౌన్సిలర్లు సాకి బాల్‌లక్ష్మి అనంద్, ముత్యాల శ్రీదేవి బుచ్చిరెడ్డి, రియాజ్, కొత్తపల్లి రాధ వేణుగోపాల్,అడ్డగట్ట కావేరి అంజిలు హెచ్చరించారు. సిద్దిపేట పట్టణంలోని కరీంనగర్, నర్సాపూర్, హైదారాబాద్, మెదక్ రోడ్లుల్లో ఇరువైపుల కొనాకార్పస్ చెట్లు ఎపుగా పెరిగి చెట్ల కొమ్మలు విద్యుత్ వైర్లకు తగులుతుండడంతో ఈదురుగాలలు, వర్షం పడిన సమయంలో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతుందని వెంటనే కొనాకార్పస్ చెట్లను తొలిగించాలని డిమాండ్ చేస్తూ పార్టీలకు అతీతంగా కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనాకార్పస్ చెట్ల కొమ్మలు వేపుగా పెరిగి విద్యుత్ వైర్లకు అడ్డుతగులుతుండడంతో కరెంట్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. సిద్దిపేటలో హరిత హారం అధికారి సామాల ఐలయ్య తన ఇష్ట రీతిగా విద్యుత్ వైర్ల కింద హరిత హారంలో కొనాకార్పస్ మొక్కలు నాటించడంతో అవి వేపుగా పెరిగి ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. చెట్ల వేర్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నీటిసరఫరా చేసే పైపుల్లోకి వెళ్లడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. విద్యుత్ వైర్ల కింద వేపుగా పెరిగిన చెట్లను వెంటనే తొలిగించి విద్యుత్‌కు అంతరాయం కలగకుండా చూడాలన్నారు. కొనాకార్పస్ విషవాయువు చెట్లను తొలిగించి వాటి స్థానంలో ఇతర మొక్కలను నాటాలని ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన సహించేది లేదన్నారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు అడ్డగట్ట శేఖర్, వహీద్‌ఖాన్, చొప్పరి రవికుమార్, సాకి రఘు, నటరాజ్, తాండ్ర నవీన్, మధు, సలీం, ముస్తక్, హబీబ్, రియాజ్, యాకుబ్, సోయేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన జెడ్పీ సిఈవో, డిప్యూటీ సిఈవో



రికార్డులను తనిఖీ చేస్తున్న జెడ్పీ సీఈవో ఎల్లయ్య

**వెల్దుర్తి, మే27 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ఎంపీడీవో కార్యాలయాన్ని జిల్లా పరిషత్ సీఈవో ఎల్లయ్య, డిప్యూటీ సీఈవో రంగాచార్యులు సోమవారం ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల కోసం కూలీల సంఖ్యను పెంచాలని వారు సూచించారు. గ్రామాల్లో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈజీఎస్ నర్సరీల్లోని మొక్కలు ఎలా ఉన్నాయో సందర్శించాలని అధికారులకు సూచించారు. అలాగే కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీవో విఘ్నేశ్వర్, సీనియర్ సహాయకులు ఆనంద్, జూనియర్ సహాయకులు శైలేందర్‌రెడ్డి, ఎపీవో రాజు తదితరులు పాల్గొన్నారు.

### నర్సరీలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



మొక్కలను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ నర్సయ్య

**గజ్వేల్, మే 27 (ప్రభాతవార్త):** గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న నర్సరీలను సోమవారం గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్నది వర్షాకాలం కాబట్టి నాటే మొక్కలను, ఇంటింటికి పంచే మొక్కలను ఆయన పరిశీలించారు. అలాగే రహదారుల వెంబడి నాటే మొక్కలను నర్సరీలో పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ఆయన వెంట మున్సిపాలిటీ ఏఈ శ్రీధర్ ఉన్నారు.

### చెక్‌డ్యాంలో మునిగి యువకుడి మృతి

**పాపన్నపేట, మే 27, ప్రభాతవార్త:** ప్రమాదావశాస్తు చెక్ డ్యాంలో మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఏడుపాయల వనదుర్గ భవాని మాత ఆలయ పరిసరాల్లోని చెక్‌డ్యాంలో ఆదివారం రాత్రికి చోటు చేసుకుంది. ఎస్ఐ నరేశ్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా నిజాంపేటకు చెందిన చేరాల వేణుబాబు శ్రీనివాస్ (30) ఆదివారం తమ బంధువులతో కలిసి ఏడుపాయలకు చేరుకుని పుణ్యస్నానాలు ఆచరించేందుకు శ్రీనివాస్ చెక్‌డ్యాంలోకి దగగా ప్రమాదావశాస్తు శ్రీనివాస్ నీట మునిగిపోయాడన్నారు. మృతుడు శ్రీనివాస్ సోదరుడు కృష్ణ ప్రసాద్ ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని చెక్ డ్యాం నుంచి శవాన్ని వెలికి తీసి పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ వివరించారు.

### పురుగుల మందు తాగి యువకుడి మృతి

**చిన్నకోడూరు, మే 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎల్లాయిపల్లి గ్రామానికి చెందిన నల్వాల బాబు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్‌లో కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే నల్వాల బాబు అర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి సోమవారం అత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న సిద్దిపేట ఫార్మర్ ఫస్ట్ ట్రస్ట్ చైర్మన్ చక్రధర్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి దహన సంస్కరణల కోసం రూ.10 వేల అర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అదుకోవాలని తాజా మాజీ సర్పంచ్ మహేందర్ కోరారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**-ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించాలి...**

**-అమ్మ ఆదర్శ పాఠశాలలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి : కలెక్టర్ రాహుల్‌రాజ్**

**రామాయంపేట, మే 27, ప్రభాతవార్త ః** అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. రామాయంపేట మండలలోని దామరచెరువు గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిని ఆరా తీశారు. విద్యార్థులు మంచిగా చదువుకునేందుకు అనువుగా ప్రభుత్వ పాఠశాలలోన సౌకర్యాల కల్పనకు మరమ్మత్త పనులు చేపట్టినట్లు తెలిపారు. పాఠశాలలు పునఃప్రారంభం నాటికి ఒక్కపని పెండింగ్ లేకుండా అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి పాఠశాలల్లో కావలసిన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలో విద్యుత్, మంచినీరు, మరుగుదొడ్లు, హ్యాండ్ వాష్ ఫ్లాట్‌ఫామ్ వంటి మౌలిక వసతులతో పాటు చిన్న, చిన్న మరమ్మత్తు పనులు సైతం పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలల్లో మైదానాలను ఉపాధి హామీ పథకం నిధులతో చదును చేపట్టాలని అన్నారు. రానున్న హరితహారంలో పండ్ల మొక్కలు నాటేందుకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మరమ్మత్తులు పూర్తి కాగానే వైట్ వాష్ వేయించాలన్నారు. పాఠశాలల్లో జరుగుతున్న పనుల ఫోటోలు పనులు ప్రారంభించడానికి ముందు, పనులు జరుగుతున్న సమయంలోను, పనులు పూర్తి అయిన తరువాత మూడు రకాల ఫోటోలను భద్రపరచాలని ఆయన పేర్కొన్నారు. పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉండాలని తెలిపారు. కలెక్టర్ తరగతి గదులన్ని తిరిగి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి నీలకంఠం, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు జీలుగ విత్తనాలు పంపిణీ



రైతులకు పచ్చిరొట్ట ఎరువులను పంపిణీ చేస్తున్న మండల వ్యవసాయ అధికారి కె.శంకర్

**నారాయణఖేడ్, మే 27 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కొరకు సబ్సిడీపై పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు సరఫరా చేస్తుందని నారాయణఖేడ్ మండల వ్యవసాయ అధికారి కె.శంకర్ అన్నారు. సోమవారం నారాయణఖేడ్ పట్టణంలో మండల వ్యవసాయ కార్యాలయం వద్ద రైతులకు రాయితీపై పచ్చిరొట్ట ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల వ్యవసాయ అధికారి కె.శంకర్ మాట్లాడుతూ నారాయణఖేడ్ మండలానికి ఇప్పటి వరకు వంద క్వింటాళ్ల జనుము విత్తనాలు, వంద క్వింటాళ్ల జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. జీలుగ పూర్తి ధర 9300 ఉండగా అందులో సబ్సిడీ 5580, రైతు వాటా కింద రూ.3720 ఉందన్నారు. ఒకబస్తా ధర మూపై కిలోల ధర రూ.1116 ఉందన్నారు. జనుము పూర్తి ధర 9050, సబ్సిడీ ధర 5430, రైతు వాటా 3620 ఉందన్నారు. 40 కిలోల జనుము విత్తనాల బస్తా ఒక్కింటికి 1448 ఉందన్నారు. పచ్చిరొట్ట ఎరువులు వాడటం వల్ల అనేక లాభాలు ఉన్నాయని అన్నారు. నేలలోని సూక్ష్మ జీవులు పెరిగి జీవ రసాయన చర్యలు జరగడం వల్ల భూసారం పెరుగుతుందన్నారు. పప్పు జాతి పంటల వల్ల రైబోజీయం బ్యాక్టిరియా పెరగడంతో ఎకరా నికి 20 నుంచి 50 కిలోల నత్రజని అందుతుందన్నారు. రైతులు రసాయన ఎరువులు వాడటం వల్ల దిగుబడి తగ్గుతుందని అందు కోరకు రైతులు వ్యవసాయ భూమిలో పశువుల పేడ వేయడం వల్ల పంటల దిగుబడి ఎక్కువగా వస్తుందన్నారు. రైతులు ప్రతి సంవత్సరం పంట మార్పిడి చేయాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న పచ్చిరొట్ట విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకో వాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు సమత, సురేష్, రాందాస్, హరిష్‌కుమార్, వినయ్‌చౌహన్, ఏటీఎం మారుతిరెడ్డి, రైతులు హన్మారెడ్డి, నారాయణ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బడంపేటలో బేగరి రాములు హత్య దారుణం

**-మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలి**

**-మాల మహానాడు, దళిత సంఘాల నాయకులు**



బడంపూటలో దళతుడు బేగరి నరసింహులు మృతికి కారకులను శిక్షించాలని ధర్నా చేస్తున్న దృశ్యం

**జహీరాబాద్, మే 27, ప్రభాతవార్త:** జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలంలోని బడంపేట గ్రామంలో మాల సామాజిక వర్గానికి చెందిన బేగరి నరసింహులును బిసి వర్గానికి చెందిన 15 మంది కలిసి కొట్టడంతోనే హైద్రాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రిలో వారం రోజులు మృత్యువుతో పోరాడి ఈ నెల 26న సాయంత్రం 4 గంటలకు తిరిగిరాని లోకాలకు చేరిపోయాడని మాల మహానాడు సంగారెడ్డి అధ్యక్షులు డాక్టర్ బి జనార్ధన్ అన్నారు. దళితులకు రక్షణ లేకుండా పోయందని, రాజ్యాంగ చట్టాలను అఉసరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల రక్షణ కొరకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశార. నర్సిములును కొట్టిన వారిపై పోలీసులు తగిన చర్యలు తసుకోవాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలకు పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వినతి చేశారు. బడంపేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద జరిపిన ధర్నాలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి విలేఖరులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘం గౌరవ అధ్యక్షులు విజయరావు, మాల మహానాడు కోహీర్ మండల అధ్యక్షులు జైపాల్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు రవి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అశోక్, తుల్జారం, విజయలక్ష్మి, రంగమ్మ, శోభారాణి, యం నర్సమ్మ, పారమ్మ, పుణ్యమ్మ, నాగేందర్, శ్రీనివాస్, రఘువీర్, నరసమ్మ, రాము తదితరులు పాల్గొన్నారు.

